# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం
29.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులా?

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలు పడుతూనే ఉన్నాయి.ఇందుకు ప్రెస్ అని మినహాయింపు ఏమీ లేదు.అసలు వాహన చట్టం ప్రకారం తమ వాహనాల మీద ప్రెస్ అని, ఇతర హెూదాల పేరుతో స్టిక్కర్లు అంటించు కోరాదు.ఈ నిబంధన ఉన్నది.అయితే ప్రభుత్వం కొత్తగా అక్రిడేషన్లు ఉన్నవారికి ప్రెస్ అని రాసుకోవచ్చుని ప్రకటించ డం ఎవరి ప్రయోజనం కోసమే లేక ఎవరి అణచివేతకో అర్థం కావడంలేదు.

## ఎవరి ప్రయోజనం కోసం ఈ వాదం..సిగ్గు..సిగ్గు






6 లో

- బురద మీడియాల మాయలో సర్కార్
- మతిలేని నిర్ణయాలతో అబాసుపాలు
- జర్నలిజంపై మంత్రి పొంగులేటికి ఉన్న అవగాహన ఎంత?..చేస్తున్నదేంటి?
- పాత్రికేయ గౌరవాన్ని దిగజార్చడం వెనక మర్మం ఏంటి?



కె.ఆర్ ఉన్నమాట

అక్రిడేషన్ సర్వ నివారిణా?

ఎవరు జర్నలిస్ట్?..
ఎవరికి అక్రిడేషన్?

రేవంత్ సర్కార్ తప్పుల మీద తప్పులు చేస్తోంది.వాహనాల మీద అక్రిడేషన్లు ఉన్న పాత్రికేయులు మాత్రమే ప్రెస్ అని రాసుకో వాలని,మిగతావారు ప్రెస్ అని రాసుకోవ ద్దని తాజాగా వివాదాస్పద జీవో జారీ చేయడం దారుణమే.ఈ చర్య నిజాయితీ పరులైన పాత్రికేయులను అగౌరవపర్చేదే.

- ➢ సెల్ఫ్ డబ్బాకే కొన్ని పాత్రికేయ సంఘాలు పరిమితమా?
- ➢ తప్పుడు నిర్ణయాలతో ఇబ్బందుల్లో రేవంత్ సర్కార్
- ➢ పార్టీ మీడియాల కొమ్ముకాయడానికేనా ప్రెస్ స్టిక్కర్ల నిబంధన
- ➢ వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లతో జర్నలిస్టులకు వచ్చే ఫాయిదా ఏంటి?
- ➢ అక్రిడేషన్ ఉంటే వాహనాలను తనిఖీ చేయరా?
- ➢ కార్పోరేట్ మీడియాల జర్నలిస్టులకు లైసెన్స్ అక్కర్లేదా?
- ➢ హెల్మెట్ లేకున్నా వారి వాహనాలకు జరిమానా విధించరా?

# అజిత్ పవార్ దుర్మరణం

బారామతిలో కుప్పకూలిన ప్రైవేట్ విమానం

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సహా ఐదుగురు మృతి

ఎన్నికల ప్రచారం కోసం వెళ్తుండగా దుర్ఘటన

విజిబిలిటీ లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందన్న విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

పవార్ మృతిపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి దిగ్భ్రాంతి

కుట్ర కోణం ఉందన్న మమత.. దర్యాప్తునకు డిమాండ్



5

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం ఆయన ప్రయాణిస్తున్న విమానం పుణె జిల్లాలోని బారామతిలో కుప్పకూలింది. ఈ ఘటనలో పవార్‌తో పాటు ముంబై వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్‌వో) వదీప్ జావద్, విమానాన్ని నడుపుతున్న కెప్టెన్ సుమిత్ కపూర్, కెప్టెన్ శాంభవి పాఠక్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలి మృత్యువాతపడ్డారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం ముంబై నుంచి బారామతి వెళు ్తండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రన్‌వేకు సమీపంలో ఈ విమానం కుప్పకూలింది. ప్రమాద తీవ్రతకు విమానం రెండు ముక్కలై మంటలు చెలరేగాయి. ఘటనా స్థలిలోనే విమానంలోని వాళ్లందరూ చనిపోయారని ప్రత్యక్షసాక్షులు పేర్కొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన మేడారం మహా జాతర

- గద్దెలపై కొలువైన సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు
- జనసంద్రమైన జంపన్న వాగు
- చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభ దర్శనం



7

# బాధితునికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**-నిత్యావసర సరుకులు పంపిణీ -**

**వాస్తవం, మందమర్రి జనవరి 28:**

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికే పరిమితమైన బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచారు పట్టణం లోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు. పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గంధం సురేష్ అనారోగ్యంతో బాధపడుతు వైద్య చికిత్స పొంది ఇంటికే పరిమితమయ్యాడు.ఇంటి పెద్ద దిక్కు అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా ఉపాధి లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం దాతల సహకారంతో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అ



ధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షులు నందిపాట రాజ్ కుమార్‌లు మాట్లాడారు.బాధితుడు అనారోగ్య కారణాలతో ఇటీవల ఆపరేషన్ జరిగిందని, దీంతో పనికి వెళ్లలేని పరిస్థితి ఉండటం, ఉపాధి లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అందించిన సమాచారంతో బాధిత కుటుంబానికి దాతల సహకారంతో నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. పట్టణంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు తమ సంస్థ నిరంతరం అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. కాగా బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ కోసం సహకరించిన చేసిన సిరిపల్లి దక్షిత్ కుటుంబ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జావిద్ ఖాన్, జావిద్ పాషా, ఓరం కవి రాజ్, సిరిపెల్లి వంశీ ఉదారి కుమార్, రమేష్, రాము పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మున్సిపల్ ఎన్నిల్లో గెలుపొందాలి

**20 వార్డుల్లో టిఆర్ఎస్ జెండా ఎగరాలే**

**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో టిఆర్ఎస్ కార్యకర్తల సమిష్టి కృషితో మున్సిపల్ ఎన్నికల్లో విజయ దుందుబి మోగించాలని అందోల్ మాజీ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ అన్నారు బుధవారం నాడు ఆందోలులోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఆందోలూలో టిఆర్ఎస్ హ్యాంలో జరిగిన అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని వారు చేసిన పనులు కూడా మా హాలంలో మంజూరైనవేనని ఆయన తెలిపారు. ఏమేమో చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం అభివృద్ధిలో కుంటూ పడిందని ఆ యన పేర్కొన్నారు. రెండు




సంవత్స రాలలోని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ విసుగు చెంది టిఆర్ఎస్ను కోరుతున్నారని ఆయన జోష్యం చెప్పారు. ప్రస్తుతం జరగబోయే జోగిపేట మున్సిపల్‌లో 20 వార్డుల్లో టిఆర్ఎస్ గెలిచి మున్సి పల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్య క్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ టిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ నరహరి రెడ్డి నరహరి రెడ్డి, మాజీ డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, మంచి జెడ్పిటి సి పల్లంచల నారాయణ, మాజీ ఎంపీపీ రామా గౌడ్ మాజీ ఎంపీటీసీ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు పట్లూరి శివశేఖర్, నాయకులు డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, సారా శ్రీధర్, జిన్నా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యాసంగి పంటకు నీళ్లు వదలాలి

**తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు**

**వాస్తవం : జగదేవపూర్**

రైతులకు యాసంగి పంటలు కెనాల్ ద్వారా నీళ్లు ఇవ్వాలని బుధవారం జగదేవపూర్ ఇరిగేషన్ డి ఇ ఇ రామావత్‌కి తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ యాసంగి పంటలకు నీళ్లు అందక గత సంవత్సరం పంటలు ఎండిపోయినాయి. ఆ పరిస్థితి మళ్ళీ రాకుండా ముందుగానే కొడకండ్ల నుండి గందమలకు వెళ్లి కానల్‌లో నీళ్లు వదలలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందు చూపు తోటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి ని కోరారు. కానల్‌లో నీళ్లు వదలడం వల్ల తిమ్మాపూర్, అనంత సా



గర్ గ్రామాలలో సుమారు 200 ఎకరాలకు నీళ్లు అందుతాయని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో నీళ్లు వదులుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంతం గణేష్ పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 14వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా గుంటుకు శిరీష రాజు నామినేషన్



**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఇందులో భాగంగా బుధవారం నాడు 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గుంటుకు శిరీష రాజు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, వార్డు నాయకులు ప్రజలతో కలిసి స్థానిక సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీసర్‌కు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గుంటుకు శిరీష రాజు మాట్లాడుతూ...వార్డు ప్రజలు మరోసారి మమ్మల్ని ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నామన్నారు.

## హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్‌ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్‌ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు.ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి , తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ స్కూల్‌ను సందర్శించిన ఎంఈఓ

**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణ్ చందా ఎంఈఓ శ్రీ అశోక్ వర్మ ఎంపీపీ ఎస్ లక్ష్మ ణ్ చందాను సందర్శించారు. దానిలో భాగంగా



మూడవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇచ్చారు.

### ఆపద కుటుంబానికి ఆసరాగా

## ఉప్పల ట్రస్ట్ ఉప్పల వెంకటేష్



**వాస్తవ :మాడుగుల**
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి చింటూ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము.తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డా,,అనిల్ చేతుల మీదుగా 10,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్ళ రాజవర్ధన్ రెడ్డి. ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉప్పల వెంకటేష్ అన్న నివాసంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కళ్ళ రాజవర్ధన్ రెడ్డి, తెల్గమల్ల వంశీ, బుచ్చిబాబు ,తోలు చరణ్, సీత రాములమ్మ , ఈర్లపల్లి యాదమ్మ పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో రాధా రాథోడ్



**వాస్తవం:లక్ష్మణ్ చందా :** గ్రామీణ ప్రాంతంలో నైపుణ్యం కలిగిన క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని లక్ష్మణ్ చందా ఎంపిడివో రాధా రాథోడ్ అన్నారు. లక్ష్మణ్ చందా మండలంలోని వడ్యాల్ హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలను గ్రామ సర్పంచ్ నరేష్‌తో కలిసి ప్రారంభించారు. మొదట క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందులో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గం స్థాయిలో పోటీలకు అర్హులన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడినవారు గెలిచిన వారి స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్, ఉపసర్పంచ్ రవీందర్, ఎక్స్ ఎంపీపీ నరేష్‌తో ఆయా గ్రామాల సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు నీళ్లు వదలాలి



**వాస్తవం : జగదేవపూర్**
రైతులకు యాసంగి పంటలు కెనాల్ ద్వారా నీళ్లు ఇవ్వాలని బుధవారం జగదేవపూర్ ఇరిగేషన్ ఈ ఈ రఘునాథ్ ప్రసాద్ కు తిగుల్ గ్రామ సర్పంచ్ రజిత, గ్రామస్తులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి పంటలకు నీళ్లు అందక గత సంవత్సరం పంటలు ఎండిపోయినాయి. ఆ పరిస్థితి మళ్ళీ రాకుండా ముందుగానే కొడకండ్ల నుండి గందామలకు వెళ్లే కెనల్‌లో నీళ్లు వదలలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందు చూపు తోటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలిని కోరారు. కెనల్ లో నీళ్లు వదలడం వల్ల తిగుల్, రాంనగర్ గ్రామాలలో సుమారు 200ఎకరాలకు నీళ్లు అందుతాయని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో నీళ్లు వదులుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య గ్రామస్తులు కరుణాకర్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వాస్తవం : దౌల్తాబాద్:**
దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచిన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లస్మయ్య తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు.కష్ట సమయాల్లో పార్టీ శ్రేణులు బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,బీఆర్ఎస్ నాయకులు భూషణం, నాగరాజు, రామచంద్రం, రమేష్, నర్సింలు, జనార్ధన్, నవీన్ పాల్గొన్నారు.

### మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా

## నామినేషన్ వేసిన లక్ష్మయ్య



**వాస్తవం : తిరుమలగిరి**
తిరుమలగిరి మున్సిపాలిటీ మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థి గా కందుకూరి లక్ష్మయ్య మొదటి సెట్ నామినేషన్ దాఖలుచేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వార్డు ప్రజల మద్దతుతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేసారు. వార్డులోని ప్రతీ ఓటరు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ఆశీర్వాదంతో మూడవ వార్డు లోని పలు పెండింగ్ పనులను పూర్తిచేస్తానన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**వాస్తవం: వేములవాడ**
వేములవాడ మండలం మల్లారం గ్రామంలో ఇటీవల మరణించిన గుడి సరళ కుటుంబాన్ని బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు నరేడ్ల రాఘవరెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారం) రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు నల్ల సంజీవరెడ్డి, సామ మల్లారెడ్డి, భగవన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి, భస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతరకు వెళ్ళే భక్తులకు అన్నదానం



**వాస్తవం:మంథని**
మంథని పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మేడారం జాతరకు వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమం ఉద్దేశించి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ఆర్యవైశ్య సంఘ సోదరులు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బస్సులను అందుబాటులో ఉంచాలని డిపో మేనేజర్ కు తెలిపారు. బస్టాండ్ లో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు గురించి తెలుసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా

## డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం



**వాస్తవం: సిరిసిల్ల:** తెలంగాణ రెరా సెక్రటరి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు. ఈ సం దర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నా రు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కా ర్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## ఘనంగా లాలా లజపతిరాయ్ జయంతి



**వాస్తవం: వేములవాడ**
వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వాతంత్ర ఉద్యమ కేసరి లాలా లజపతి రాయ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లజపతి రాయ్ చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు దుర్శేట్టి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు

**తోకల శ్రీనివాసరెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**



ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనే మా ముఖ్య ఉద్దేశ్యం అని రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్, మైలార్దేవపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేటలో పర్యటించారు. జరుగుతున్న అభివృద్ధి పనుల పై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్, మహిళా బిల్డింగ్ పనులను పరిశీలించామన్నారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక మహిళలు, బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. నిరంతరం డివిజన్ పరిధిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులలో జాప్యం జరగకుండా చూస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ప్రేమావతి పేట్ శివాజీ యూత్ యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, పి. మల్లేష్ యాదవ్, టి. సురేష్ ముదిరాజ్, మురళీమోహన్, పీ.రఘు, సర్వోత్తమ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఈశ్వర్, శ్రీరాం యాదవ్ పాల్గొన్నారు.

## డిసీ సురేష్‌ని సన్మానించిన
# ఆల్ పార్టీ నాయకులు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

యూసఫ్ గూడ( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) జిహెచ్ఎంసి సర్కిల్ కి నూతనంగా వచ్చిన డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సురేష్ ని, ఆల్ పార్టీల రాజకీయ నాయకులు( ప్రతినిధులు) అందరూ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి దేవేందర్, సిపిఎం పార్టీ నాయకులు టి.సాయి శేషగిరిరావు, దిలీప్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినోద్, రామకృష్ణలు వారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సురేష్ మాట్లాడుతూ, గత 35 సంవత్సరాల నుంచి ఖైరతాబాద్ చుట్టుపక్క ప్రాంతాలలోనే పనిచేశానని, వివిధ పదవులు స్వీకరించి పని చేశానని, అంచెలంచెలుగా ఎదిగి డిఎంసి స్థాయికి వచ్చానని, విధులు నిర్వహించే విషయంలో నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తానని ఇందుకు ఆల్ పార్టీల(అన్ని పార్టీల) నాయకులు సహకరించాలని కోరారు. తనకు సన్మానించడానికి వచ్చిన నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.

# భర్తను అతికిరాతకంగా హతమార్చిన భార్య

**వాస్తవం : మాడుగులపల్లి:**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని మండలంలోని సీత్యాతండా గ్రామంలో వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను భార్య అతికిరాతకంగా హతమార్చిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, సీత్యాతండాకు చెందిన రామావత్ రవి వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలోని పిఏసిఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. భార్య లక్ష్మి వ్యవహార శైలి పై అనుమానం వ్యక్తం చేస్తూ ఇటీవల తరచూ దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి. భర్త అడ్డుగా నిలుస్తున్నాడని భావించిన భార్య లక్ష్మి తన ప్రియుడితో కలిసి పన్నాగం పన్ని రవిని హతమార్చినట్లు సమాచారం. అనంతరం పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఇద్దరు కుమారులు



ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఫిబ్రవరి 9న తుక్కాపూర్‌లో
## రాష్ట్ర స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



**వాస్తవం : దౌల్తాబాద్:**

ఫిబ్రవరి 9న తొగుట మండలం తుక్కాపూర్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్?లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు అన్నారు. బుధవారం దౌలతాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ శాఖకు రూ. 15 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, లీడ్ క్యాప్ భూములను పరిరక్షించాలని లీజుల పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడం మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు తెలిపారు. గ్రామ అధ్యక్షుడిగా మాందాపురం పరుశరాములు, ఉపాధ్యక్షుడిగా డాకోల బాబు, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ మల్లయ్య, వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# వక్ఫ్ బోర్డు ఆదాయానికి భారీ గండి

**బోడుప్పల్ కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు**

**మేడిపల్లి : వాస్తవం :**



బోడుప్పల్లోని సర్వే నెం.150 యందు గల మస్జీద్ ఈ కుతుబ్షాహీ అలంగీర్‌కు సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ మస్జీద్ కమిటీపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ (టి ఎస్ ఆర్ టి సి అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్) మరియు కోశాధికారి మహమ్మద్ అసిఫ్ అలీ (సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగి) వక్ఫ్ బోర్డు నిధులను తమ వ్యక్తిగత అవసరాలకు మళ్లించారని ముస్లింలు ఆరోపిస్తున్నారు. కమిటీ ఏర్పడిన సంవత్సరం నుండి నుంచి మస్జీద్కు వచ్చే చందాలు, డొనేషన్లు మస్జీద్ ఖాతాలో కాకుండా కమిటీ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి మళ్లుతున్నాయని తెలుస్తోంది. ఇప్పటివరకు సుమారు పది నుంచి పదిహేను లక్షల రూపాయల వరకు నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై ముస్లింలు ప్రశ్నించగా, కమిటీ సభ్యులు సరైన వివరాలు వెల్లడించకుండా, దొంకాతిరుగుడు సమాధానాలు చెబుతూ ప్రశ్నలు అడిగిన ముస్లింలు భయభ్రాంతులకు గురిచేస్తూ వివరాలు కావాలంటే లేటర్ రాసి పాన్ కార్డు, ఆధార్ కార్డు సమర్పించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా, మస్జీద్ ముందు ప్రాంతంలో వక్ఫ్ బోర్డు లేదా మున్సిపల్ అనుమతులు లేకుండానే అనేక దుకాణాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం. ఆ దుకాణాల నుంచి వసూలు చేస్తున్న అద్దెను ఫోన్పే, గూగుల్పే వంటి ఆన్లైన్ చెల్లింపుల ద్వారా నేరుగా ప్రెసిడెంట్, కోశాధికారి వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లిస్తున్నారని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అద్దె ఆలస్యంగా చెల్లిస్తే దుకాణదారులను బెదిరింపులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపి స్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంపై వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని ముస్లింలు డిమాండ్ చేస్తున్నారు.






సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

# బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమేనా?

**మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**సీట్ల కేటాయింపులో అధికార ప్రతిపక్షాల దోబూచులాట**

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు. అభ్యర్థుల ఎంపికలో అధికార పార్టీ ఆలస్యం బిఆర్ఎస్ పార్టీకి కలిసొచ్చేలా కనబడుతుంది. ఇరుపార్టీలు వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి అడుగులు వేస్తున్నట్లు కనబడుతునప్పటికి, అభ్యర్థుల ఎంపికలో సీట్ల సర్దుబాటుకోసం ఒకరి కొకరు పరస్పరం సహకరించుకుంటున్నారని ఇటీవల ఓ నాయకుని మెసేజ్ సోషల్ మీడియాలో రావడంతో స్థానికుల్లో చర్చకు తావిస్తున్నది. అదీగాక.! అధికార పార్టీలో చైర్మన్ ఎవరన్నది.? పెద్ద తలనొప్పిగా మారిందన్నది వాస్తవం. అందుకు నిదర్శనం పోటీచేస్తున్న ప్రతీ అభ్యర్థి గెలిస్తే నేనే చైర్మన్ అంటూ ప్రచారం చేయడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తుంది. అధికార పార్టీనుండి ఒక్కో వార్డుకు ముగ్గురు నలుగురు అభ్యర్థులు కౌన్సిలర్ టికెట్ కోసం పోటీపడడం ప్రతిపక్ష బిఆర్ఎస్ కు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చును. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలో చైర్మన్ అభ్యర్థిగా ఒక్కరిపేరు మాత్రమే బలంగా వినిపిస్తున్నది. బిఆర్ఎస్ పార్టీ ఏడు నుంచి తొమ్మిది స్థానాలు గెలుస్తున్నట్లు ప్రాథమిక సర్వే ఫలితాలు చెబుతున్నాయి. అదిగాక.! బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి ఓటు అదనపు బలంగా చెప్పవచ్చు. ఏదేమైనా ఈ సారి బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠం దక్కుంచుకునే దిశగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా గతంలో దళితబంధు పథకంలో లబ్దిదారుల నుండి కమిషన్లు తీసుకున్న కొందరు నాయకులు ఇప్పుడు అధికార ప్రతిపక్ష పార్టీలలో ఉండగా.! ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో వారు పోటీకి సిద్ధమైతే దళిత బంధు లబ్దిదారుల ఓటు ఎటువైపో వేచి చూడాల్సిందే మరి.




# అజిత్ పవార్ దుర్మరణం

**బారామతిలో కుప్పకూలిన ప్రైవేట్ విమానం**
**మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సహా ఐదుగురు మృతి**
**ఎన్నికల ప్రచారం కోసం వెళ్తుండగా దుర్ఘటన**
**విజిబిలిటీ లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందన్న విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**
**పవార్ మృతిపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి దిగ్భ్రాంతి**
**కుట్ర కోణం ఉందన్న మమత.. దర్యాప్తునకు డిమాండ్**



**మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం ఆయన ప్రయాణిస్తున్న విమానం పుణె జిల్లాలోని బారామతిలో కుప్పకూలింది. ఈ ఘటన లో పవార్‌తో పాటు ముంబై వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్‌వో) విదీప్ జావద్, విమానాన్ని నడుపు తున్న కెప్టెన్ సుమిత్ కపూర్, కెప్టెన్ శాంభవి పాఠక్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలి మృత్యువాతపడ్డారు.**

హైదరాబాద్/ముంబై, జనవరి 28 :

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం ఆయన ప్రయాణిస్తున్న విమానం పుణె జిల్లాలోని బారామతిలో కుప్పకూలింది. ఈ ఘటనలో పవార్‌తో పాటు ముంబై వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్‌వో) విదీప్ జావద్, విమానాన్ని నడుపుతున్న కెప్టెన్ సుమిత్ కపూర్, కెప్టెన్ శాంభవి పాఠక్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలి మృత్యువాతపడ్డారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం ముంబై నుంచి బారామతి వెళ్తుండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రన్‌వేకు సమీపంలో ఈ విమానం కుప్పకూలింది. ప్రమాద తీవ్రతకు విమానం రెండు ముక్కలై మంటలు చెలరేగాయి. ఘటనాస్థలిలోనే విమానంలోని వాళ్లందరూ చనిపోయారని ప్రత్యక్షసాక్షులు పేర్కొన్నారు.పవార్ మరణంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి మోదీ, హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అభివృద్ధికి పవార్ ఎంతో కృషి చేశారని ముర్ము అన్నారు. అట్టడుగు స్థానం నుంచి ప్రజా నాయకుడిగా ఎదిగిన పవార్ ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచే ఉంటారని మోదీ తెలిపారు. పవార్ మరణం ఎన్సీపీ కుటుంబానికి తీవ్ర నష్టమని అమిత్ షా అన్నారు. పవార్ కుటుంబానికి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితరులు సానుభూతి తెలియజేశారు. రాష్ట్రంలో మూడు రోజులు సంతాప దినాలుగా పాటిస్తామని సీఎం ఫడ్నవీస్ తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో గురువారం ఉదయం 11 గంటలకు జరుగనున్న అంత్యక్రియలకు ప్రధాని, హోం మంత్రి హాజరయ్యే అవకాశముందని సంబంధిత వర్గాలు తెలిపాయి.పవార్ విమాన ప్రమాదంలో రాజకీయ కుట్ర కోణం కనిపిస్తున్నదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అనుమానం వ్యక్తం చేశారు. 'పవార్ బీజేపీని వీడాలన్న యోచనలో ఉన్నారని రెండురోజుల కిందటే విన్నా. ఇంతలోనే ఈ ప్రమాదం జరిగింది. దేశంలోని రాజకీయ నాయకుల భద్రతపై ఈ ప్రమాదం అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలి. మరే ఇతర ఏజెన్సీలపై మాకు నమ్మకం లేదు' అని మమత అన్నారు. ఆమె వ్యాఖ్యలను తాము సమర్థిస్తున్నామని, ఈ ఘటనపై పారదర్శకమైన దర్యాప్తు చేయించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, శివసేన యూబీటీ ఎంపీ అనిల్ దేశాయ్, కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తదితరులు డిమాండ్ చేశారు. కాగా ఇది ప్రమాదవశాత్తు జరిగిన దుర్ఘటన అని, దీనికి రాజకీయ రంగు పులమద్దని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు.

# నర్సాపూర్‌ను కైవసం చేసుకుంటాం

## ఇన్చార్జి వెంకటరామిరెడ్డి



**నర్సాపూర్ : వాస్తవం**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నరసాపూర్ లోని తిరిగి కనీసం చేసుకుంటామని బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి వెంకట్రామారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ టి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి వెంకట్ రాం రెడ్డి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు.గత బి ఆర్ ఎస్ హయాంలో నే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింద న్నారు.కావున మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కార్యకర్తలకు సూచించారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలందరూ కలసి గట్టిగా ఉండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.

# సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

**వాస్తవం: రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం గోదావరి నది ఒడ్డున వెలిసినటువంటి సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. గోలివాడ మహా జాతరకు భారీగా భక్తులు తరలి వచ్చారు. అనంతరం సారలమ్మ తల్లిని రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, దేవదాయ శాఖ ఈవో రాజు కుమార్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ప్రవీణ్ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, అంతర్గం వైద్య అధికారి ఉదయ్ కిరణ్,గ్రామ సర్పంచ్ కొలిపాక చంద్ర రెడ్డి, దారవేణి జ్యోతి – పరమేష్, కమిటీ సభ్యులు కోలా రామూర్తి గౌడ్, గోపాల్ యాదవ్, బాలసాని సత్తయ్య గౌడ్, పల్లికొండ తిరుపతి, ధరణి నరేందర్, సోకాల హనుమమ్మ, లింగన్న, మేడారం శంకరయ్య, ఎనగంటి దామోదర్ రావు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లీగల్ సెల్ అడ్వ వైజర్ మేడారం సాయి చందు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులా?

వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలు పడుతూనే ఉన్నాయి.ఇందుకు ప్రెస్ అని మినహాయింపు ఏమీ లేదు.అసలు వాహన చట్టం ప్రకారం తమ వాహనాల మీద ప్రెస్ అని, ఇతర హెూదాల పేరుతో స్టిక్కర్లు అంటించుకోరాదు.ఈ నిబంధన ఉన్నది.అయితే ప్రభుత్వం కొత్తగా అక్రిడేషన్లు ఉన్నవారికి ప్రెస్ అని రాసుకోవచ్చుని ప్రకటించడం ఎవరి ప్రయోజనం కోసమే లేక ఎవరి అణచివేతకో అర్థం కావడంలేదు.

## ఎవరి ప్రయోజనం కోసం ఈ వాదం..సిగ్గు..సిగ్గు






- బురద మీడియాల మాయలో సర్కార్
- మతిలేని నిర్ణయాలతో అబాసుపాలు
- జర్నలిజంపై మంత్రి పొంగులేటికి ఉన్న అవగాహన ఎంత?..చేస్తున్నదేంటి?
- పాత్రికేయ గౌరవాన్ని దిగాజార్చడం వెనక మర్మం ఏంటి?

రేవంత్ సర్కార్ తప్పుల మీద తప్పులు చేస్తోంది.వాహనాల మీద అక్రిడేషన్లు ఉన్న పాత్రికేయులు మాత్రమే ప్రెస్ అని రాసుకోవాలని,మిగతావారు ప్రెస్ అని రాసుకోవద్దని తాజాగా వివాదాస్పద జీవో జారీ చేయడం దారుణమే.ఈ చర్య నిజాయితీ పరులైన పాత్రికేయులను అగౌరపర్చేదే.

- సెల్ఫ్ డబ్బాకే కొన్ని పాత్రికేయ సంఘాలు పరిమితమా?
- తప్పుడు నిర్ణయాలతో ఇబ్బందుల్లో రేవంత్ సర్కార్
- పార్టీ మీడియాల కొమ్ముకాయడానికేనా ప్రెస్ స్టిక్కర్ల నిబంధన
- వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లతో జర్నలిస్టులకు వచ్చే ఫాయిదా ఏంటి?
- అక్రిడేషన్ ఉంటే వాహనాలను తనిఖీ చేయరా?
- కార్పోరేట్ మీడియాల జర్నలిస్టులకు లైసెన్స్ అక్కర్లేదా?
- హెల్మెట్ లేకున్నా వారి వాహనాలకు జరిమానా విధించరా?



కె.ఆర్ ఉన్నమాట

అక్రిడేషన్ సర్వ నివారిణా?

ఎవరు జర్నలిస్ట్?.. ఎవరికి అక్రిడేషన్?

**ఇటీవల** జర్నలిస్టులంటే ఎవరు? అనే సందేహాలు నలువైపుల నుంచి వస్తున్నాయి. ఎవరు జర్నలిస్టులని ఓ వైపు ప్రజలు మరో వైపు ప్రభుత్వంలో కూడా సందిగ్ధతే ఉంది. జర్నలిస్టులను గుర్తించాలంటే ప్రభుత్వం ఇచ్చే 'ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డు అక్రిడేషన్' అనేదే ప్రామాణికమని కొందరంటుంటే లేదు.. లేదు అక్రిడేషన్‌కి జర్నలిస్టులకి సంబంధం లేదని మరికొందరంటున్నారు. ఇలా రెండు భిన్న వాదనల నడుమ పాత్రికేయులు అంటే ఎవరు? వారి విధివిధానాలంటే ఏంటనే ప్రశ్న చాలామంది నుంచి వ్యక్తమవుతోంది. ఈ ప్రశ్నలకు సమాధానం వెతుకుదాం... జర్నలిజాన్ని ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలుస్తారు. శాసన,కార్యనిర్వాహక,న్యాయ వ్యవస్థల తరువాత ఫోర్త్ ఎస్టేట్‌గా పాత్రికేయానిదే స్థానం. ప్రజాస్వామ్యానికి కావలిగా జర్నలిజం అత్యున్నత స్థానంలో కీర్తించబడుతోంది. ఒక్క సిరా చుక్క లక్షల మెదళ్లలో కదలిక తేగలుతుందని, పత్రిక ఒకటుంటే పదివేల సైన్యం ఉన్నట్లేనని ఇలా అనేక వర్ణనలతో ఎందరో మహానుభావులు పాత్రికేయం గొప్పతనాన్ని ఎలుగెత్తారు. అయితే ఇంతటి గొప్ప వ్యవస్థలో గడిచిన 15 సంవత్సరాలుగా అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పాత్రికేయ వృత్తిపై అనేక రకాల ఆరోపణలు విన్పిస్తున్నాయి. అసలు జర్నలిజం ఉణికే ప్రమాద పుటంచుల్లోకి నెట్టివేయబడింది.ఒకప్పుడు పత్రికలు వార్తల మీద అమ్ముడుపోయేవి..నేడు వార్తల మీద కాకుండా తమ హిడెన్ అజెండా మీదనే మీడియా సంస్థలు నడుస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల నడవడిక మీద అనేక సందేహాలు నెలకొన్నాయి. దీంతో ఎవరు జర్నలిస్టు? ఎవరు జర్నలిస్టు కాదు అనే ప్రశ్న అన్నివర్గాల నుంచి ఉత్పన్నమవుతోంది.

అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని అది లేకుంటే జర్నలిస్టు కాదనే భావనను ప్రభుత్వాలే పరోక్షంగా పెంచి పోషిస్తూ వచ్చాయి. దీనికి కొందరు జర్నలిస్టు యూనియన్ల తాబేదారు నాయకులు తోడై ఈ విషయానికి విపరీత ప్రచారం కల్పించారు. ఈ ప్రచారమే నిజమనుకుని ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులని మిగతా వారు నఖీలీలంటూ పాత్రికేయులపై వివక్షత చూపుతున్నారు. రాజ్యాంగం తెలిసిన ఐఎఎస్, ఐపిఎస్, గ్రూప్ వన్ అధికారులతోపాటు వివిధ ఉన్నతస్థాయి అధికారులు, రాజకీయ నేతలు కూడా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టనే వివక్ష కొనసాగిస్తుండటం ఆశ్చర్యం కల్గించే అంశమే. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ పాత్ర అంటే ఏంటో వారికి తెలియదా? లేక ప్రభుత్వం, కొందరు దళారీలు కల్పించిన ప్రచారానికి భయపడి పాత్రికేయులపై అక్రిడేషన్ అనే వివక్ష కొనసాగిస్తున్నారా? అనేది తేలాల్సి ఉన్నది.

అక్రిడేషన్ అనేది సర్వ రోగ నివారిణి ఎంత మాత్రం కాదు..జర్నలిజాన్ని గుర్తించే పట్టా అంతకన్నా కానే కాదు. అది కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉచిత ప్రయాణ రాయితీ కార్డు మాత్రమే. ఈ కార్డుని ఆధారంగా చేసుకుని జర్నలిస్టులని గుర్తిస్తామంటే అంతకన్నా తెలివి తక్కువతనం మరొకటి లేదు. అలా ఎవరైనా ప్రయత్నించారంటే వారికి జర్నలిజంపై, ప్రజాస్వామ్యంపై, భారత రాజ్యాంగంపై అవగాహన లేదనే చెప్పవచ్చు. జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది అతనికి ఉన్న జ్ఞానం..సమాజం హితంపై అతనికున్న ఆలోచన ఆధారంగానే చేయాలి. ప్రజాహితమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండే వారందరూ జర్నలిస్టులే. ఒక జర్నలిస్టుకి గుర్తింపు ఆ మీడియా సంస్థ ఇచ్చే గుర్తింపు కార్డే అత్యున్నత ప్రామాణికం. ప్రభుత్వ రాయితీలు,అక్రిడేషన్ వద్దనుకుని నిజాయితీగా ప్రజల కోసం కలాన్ని పట్టిన ఎందరో నిఖార్సయిన పాత్రికేయులు నేడూ ఉన్నారు. మరి అలాంటివారందూ జర్నలిస్టులు కాదని, అలాంటివారికి ప్రెస్ క్లబ్బుల్లో సభ్యత్వం ఇవ్వం అని వారి వాహనాల మీద ప్రెస్ స్టిక్కర్లు అంటించరాదని,అలాంటివారిని ప్రభుత్వ సమావేశాలకు వార్తల సేకరణ కోసం రానీయమని ఎవరైనా చెబుతున్నారంటే వారు ఖచ్చితంగా దళారీలే అయి ఉంటారు.ఇక అక్రిడేషన్ అనేది ఒకప్పుడు ఉచిత ప్రయాణ రాయితీ కార్డుగా మాత్రమే ఉన్నప్పుడు అక్రిడేషన్‌లు అర్హులైన జర్నలిస్టుందరి జేబులో ఉండేవి. అయితే రాను రాను తమ స్వార్థ ప్రయోజనాల కోసం అక్రిడేషన్ ఉంటే డబుల్ బెడ్ రూం ఇండ్లు వస్తాయని, కార్పోరేట్ వైద్యం, ప్రెస్ క్లబ్బులో సభ్యత్వాలు, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య వస్తుందని అనేక ఎన్నికల హామీలు..భ్రమలు వెరసి నేడు అక్రిడేషన్ అంగట్లో సరకులా మారింది. జర్నలిజానికి సంబంధంలేని వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు, అసాంఘీక శక్తుల జేబుల్లో అక్రిడేషన్లు చేరిపోతున్నాయి. ఒక్క అక్రిడేషన్‌కి నేడు రూ.30 వేల నుంచి రూ.60 వేల దాకా మార్కెట్లో ధర పలుకుతోందనే గుసగుసలు విన్పిస్తున్నాయి. అంటే మనం రూ.30 నుంచి 60 వేల దాకా ఇచ్చుకోగలిగితే ఒక్క రోజులోనే జర్నలిస్టుగా మన జేబులో అక్రిడేషన్ ఉంటుంది. అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుగా మారిపోయి ఒక్కరోజులోనే ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలకు అర్హత సాధించొచ్చన్నమాట. జర్నలిజం కోర్సులు చేయాల్సిన పనిలేదు..ప్రజాహితం అంతకన్నా అవసరం లేనేలేదు...అక్షరం రాయరాకున్నా పర్వాలేదు..జస్ట్ రూ. 30 వేల నుంచి రూ.60 వేలు మన దగ్గర ఉంటే చాలు. సీనియర్ జర్నలిస్ట్, అక్రిడేటెట్ జర్నలిస్ట్ అనే ముద్ర తగించుకోవచ్చు.అన్నీ కుదిరితే డబుల్ బెడ్ రూం ఇండ్ల లిస్టుల జాబితాలో చోటు దక్కించుకోవచ్చు. ఇదంతా నేడు జరుగుతున్న వాస్తవ పరిస్థితి. దీనికంతటికి కారణం ప్రభుత్వ ఉదాసీనతేనని చెప్పక తప్పదు. సమాచార శాఖలో ఉన్న నిబంధనలను కాలణుగుణంగా మార్చకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఇప్పుడు ప్రపంచమంతా డిజిటల్‌మయం అయింది. నగదు రహిత ప్రపంచంగా గొప్పగా చెప్పుకుంటూ పత్రికా రంగంలో మాత్రం ప్రింటింగ్, కాపీలు, సర్క్యులేషన్ అంటూ లెక్కలు వేసి గ్రేడింగ్‌లు, రేటింగ్‌లు, అక్రిడేషన్లు అంటూ పాత్రికేయ వృత్తిని మకిలిపట్టించారు. మరో విషయం ఏంటంటే నేడు మారుతున్న కాలానికనుగుణంగా సమాచార శాఖలోని జీవోలను మార్చాలనే వాదం బలంగా విన్పిస్తోంది. కార్పోరేట్ శక్తులు, వ్యాపారులు, రాజకీయ పార్టీల చేతుల్లో నడుస్తున్న మీడియాలకే నేడు మూడొంతులు అక్రిడేషన్లు ఉన్నాయి. మరి అలాంటి మీడియాల్లో వచ్చే వార్తల్లో నిజాలుంటున్నాయా? ఒక పత్రికది ఒకరంగు..మరో పత్రికది మరో రంగు. ఒక పత్రికలో ఒక పార్టీ వార్త..మరో మీడియాలో మరో పార్టీ భజన. మరి నిజాలు చెప్పకుండా ఓ వైపు పక్షపాతంగా ఉంటున్న ఇలాంటి మీడియాలన్నింటికి అన్ని రాయితీలు ఇస్తూ, అక్రిడేషన్లు ఇస్తూ గుర్తింపు ఇచ్చినప్పుడు.. నిజాన్ని నిర్భయంగా..ప్రజాహితమే లక్ష్యంగా పనిచేస్తూ అక్షరాలనే నమ్ముకున్న చిన్న మీడియాలపై వివక్ష ఎందుకు? అందులో పనిచేసే జర్నలిస్టులని జర్నలిస్టులు కాదని అనడం ఎందుకు? ఈ పరిస్థితి దారుణమైనది కాదా? ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాచార శాఖ లేదా ప్రభుత్వం వద్ద సమాధానాలు ఉండవు. నిబంధనల ప్రకారం అక్రిడేషన్లు ఇవ్వడంలో తప్పులేదు. అయితే సర్వ రోగ నివారిణిలా అన్ని పనులకు అక్రిడేషన్ అనేదాన్ని ప్రమాణికంగా తీసుకోవడమే సరియైన విధానం కాదు. ఈ విషయాన్ని ఏ జర్నలిస్టూ ఒప్పుకోరు. ఎందుకంటే జర్నలిస్టులకి అక్రిడేషన్ అనేది ఎట్టి పరిస్థితుల్లో గుర్తింపు పత్రం కాదు. అది కేవలం ఉచిత బస్సు ప్రయాణ రాయితీ కార్డు మాత్రమేని మరో మారు చెప్పాల్సి వస్తోంది. ఈ విషయాన్ని అన్ని వర్గాలవారు గుర్తిస్తే ఎవరు జర్నలిస్టు? ఎవరు జర్నలిస్టు కాదు? అనే ప్రశ్నకు సమాధానం తప్పక దొరుకుతుంది.

### తొంబైశాతం అక్రిడేషన్లు.. పార్టీ మీడియాల చేతుల్లోనే..

పత్రికలు, మీడియాలు ప్రజల కోసం పనిచేస్తాయి కావున వాటికి కార్యాలయాల నిర్మాణాల కోసం ప్రభుత్వ స్థలాలు, మీడియాలు నడవడానికి ప్రకటనలు..అందులో పనిచేసే విలేకర్లకు అక్రిడేషన్లు, ఇతర రాయితీలు కల్పిస్తాయి. ఇవన్నీ ప్రజల కోసం పనిచేస్తాయనే ఉద్దేశ్యంలో కల్పించినవి మాత్రేమే. కానీ నాటి పరిస్థితులు నేడు లేవు. నేడు అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణిలో ఉన్న మీడియాల్లో దాదాపు తొంభై తొమ్మిది శాతం వివిధ పార్టీల ఆధ్వర్యంలో నడిచే మీడియాలే. మరి అలాంటి మీడియాల్లో ఎలాంటి వార్తలుంటాయి? తమకు నచ్చిన నేతలను ఆకాశానికెత్తడం..గిట్టని నేతలపై దుమ్మెత్తి పోయడం ఇదే కదా నేటి జర్నలిజం. ఇలాంటి జర్నలిజంతో కోట్లాది రూపాయలు దండుకుని కుబేరులుగా మారిన కొందరి మూలంగా యావత్ పాత్రికేయమే పతనావస్థకు చేరింది.పార్టీల కోసం పనిచేసే మీడియాలకు ప్రభుత్వ రాయితీలు ఎందుకు ఇవ్వాలి.నిత్యం తమ పార్టీల జపం చేసే మీడియాలకు రాయితీలు,ఇతర సౌకర్యాలు ఇవ్వడం న్యాయమేనా? ఇది చట్ట ప్రకారం చెల్లుబాటు అవుతుందా? అనే విషయాల మీద అనేక సందేహాలు వస్తున్నాయి. వీటన్నింటిని నివృత్తి చేయాల్సింది ప్రభుత్వమే. చట్టాల్లో సమూల మార్పులు తీసుకొచ్చి ఫోర్త్ ఎస్టేట్‌ని బతికించాల్సిన ప్రధాన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. ఎందుకంటే జర్నలిజం బతికి ఉంటేనే అన్ని ఇజాలు మనగలిగేది.మరి ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ సర్కార్ తప్పుల మీద తప్పులు చేస్తోంది.వాహనాల మీద అక్రిడేషన్లు ఉన్న పాత్రికేయులు మాత్రమే ప్రెస్ అని రాసుకోవాలని,మిగతావారు ప్రెస్ అని రాసుకోవద్దని తాజాగా వివాదాస్పద జీవో జారీ చేయడం దారుణమే.ఈ చర్య నిజాయితీ పరులైన పాత్రికేయులను అగౌరపర్చేదే.వాస్తవానికి అనర్హులు,పెండ్లి పత్రికలు ప్రింట్ చేసేవారు కూడా తమ వాహనాల మీద ప్రెస్ అని రాసుకుంటున్నారు.అలాగే రియల్ బ్రోకర్లు,ఇనుప సామాను దొంగలు కూడా తమ వాహనాల మీద ప్రెస్ అని రాసుకుంటున్నారు.ఇలా రాసుకోవడానికి ప్రధాన కారణం..వారి వాహనాలను పోలీసులు తనిఖీ చేయరని,హెల్మెట్ ధరించకున్నా జరిమానా విధించరని,లైసెన్స్ లేకున్నా వాహనాలను ఆపరనే ప్రధాన కారణంతో చాలామంది నాన్‌జర్నలిస్టులు వాహనాల మీద ప్రెస్ స్టిక్కర్లు వేసుకుంటున్నారు.అయితే ఇప్పుడు మారుతున్న పరిస్థితుల్లో హెల్మెట్ లేకున్నా,లైసెన్స్ లేకున్నా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలు పడుతూనే ఉన్నాయి. ఇందుకు ప్రెస్ అని మినహాయింపు ఏమీ లేదు.అసలు వాహన చట్టం ప్రకారం తమ వాహనాల మీద ప్రెస్ అని, ఇతర హెూదాల పేరుతో స్టిక్కర్లు అంటించుకోరాదు.ఈ నిబంధన ఉన్నది.అయితే ప్రభుత్వం కొత్తగా అక్రిడేషన్లు ఉన్నవారికి ప్రెస్ అని రాసుకోవచ్చుని ప్రకటించడం ఎవరి ప్రయోజనం కోసమే లేక ఎవరి అణచివేతకో అర్థం కావడంలేదు.వాస్తవానికి వాహనాల మీద ప్రెస్ అని రాసుకోవడంతో జర్నలిస్టులకు వచ్చే లాభం ఏమీ లేదు.ఒకప్పుడు వార్తల సేకరణలో ప్రెస్ అని రాసి ఉంటే వారికి సంబంధిత స్థలం లేదా కార్యక్రమాలకు వెళ్ళడానికి సులువుగా అవకాశం ఉండేది.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.వాహనాల మీద ప్రెస్‌స్టిక్కరు ఉంటే జర్నలిస్టుల బతుకుల్లో మార్పు ఏమీ రాదు.అయితే అక్రిడేషన్ ఉన్నవారికి మాత్రమే వాహనాల మీద ప్రెస్ అని రాసుకోవచ్చు.. మిగతావారికి అవకాశం లేదని చెప్పడమే పూర్తిగా అభ్యంతరకరం.

అక్రిడేషన్లు ఎంతమందికి ఉన్నాయి? అసలు అక్రిడేషన్లు నిబంధనల ప్రకారం ఇస్తున్నారా? అసలు నేడు పెద్ద పత్రికలుగా చెలామణి అవుతున్న పత్రికల అసలు సర్క్యులేషన్ ఎంత? ప్రభుత్వం ఇస్తున్న అక్రిడేషన్లు కల పత్రికలు, మీడియాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి? ప్రజల కోసమా? పార్టీల కోసమా?ఇలా అనేక ప్రశ్నలకు సమాధానం లేకుండానే అక్రిడేషన్లు అనే భూతాన్ని జర్నలిస్టుల మీద రుద్దడం ఈ ప్రభుత్వం చేస్తున్న అతిపెద్ద తప్పు.ఇప్పటికే జర్నలిస్టులకు అక్రిడేషన్లు,ఇండ్ల జాగలు లేక ఈ ప్రభుత్వం మీద పాత్రికేయులు మండిపడుతున్నారు.ఈ పరిస్థితుల్లో జర్నలిజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఇంకా విధానాలను, నిబంధనలను సరళీకృతం చేయాల్సిన సర్కార్ పిచ్చి చేష్టలకు పాల్పడటం రేవంత్ సర్కార్ పతనానికేనని చెప్పక తప్పదు.అసలు రాష్ట్ర సమాచార శాఖకు మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అసలు జర్నలిస్టుల సమస్యల మీద, జర్నలిజం మీద ఎంత అవగాహన ఉన్నదో తెలియదు.. కానీ ఆయన చేస్తున్న ప్రకటనలు,అమలు చేస్తున్న విధానాలు ప్రభత్వ నాశనానికేననే సంకేతాలు వస్తున్నాయి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంపై సుప్రీంకోర్టులో తీర్పు వ్యతిరేకంగా ఉన్నా.. మంత్రి పదేపదే త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అని ప్రకటించడం కేవలం అవగాహన రాహిత్యమే.ఓ పక్క సుప్రీం కోర్టు తీర్పే వ్యతిరేకంగా ఉన్నప్పుడు మంత్రి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఎలా ఇస్తారో ఆయనకే తెలియాలి? ఇక కొన్ని జర్నలిస్టు సంఘాలు ఏదో వినతి పత్రాలు మంత్రులకు ఇస్తూ తమకు తోచింది రాసుకుంటూ సామాజిక మాధ్యమాల్లో సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ తామేదో జర్నలిస్టులకు మేలు చేసినట్లుగా తెగ హడా విడి చేస్తున్నారు.ఓవైపు ప్రభుత్వం మరో వైపు జర్నలిస్టు సంఘాలు కేవలం ప్రచారం కోసమే తాపత్రయపడుతూ కాలం నెట్టుకొస్తున్నారు తప్ప జర్నలిస్టుల సమస్యలకు మూలాలను వెతకడంలో వైఫల్యం చెందుతున్నాయి.ఇప్పుడు వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లు వేసుకుంటే జర్నలిస్టులకు వచ్చే అదనపు లాభం ఏంటి? వేసుకోకపోతే వచ్చే నష్టం ఏంటి? ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే.దానికి జర్నలిస్టులైనా..నేతలైనా..అధికారులైనా మినహాయింపు లేదు.ఇంతవరకు ఓకే..కానీ అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు మాత్రమే ప్రెస్ అని రాసుకోవచ్చన్నదే హాస్యాస్పదం.ఇది జర్నలిస్టులను అగౌరపర్చే చర్యనే.అసలు జర్నలిస్టుకు అక్రిడేషన్ అనేది గుర్తింపు కాదు.. యూనివర్సిటీ పట్టాకానేకాదు.అది కేవలం ప్రయాణ రాయితీ కార్డు మాత్రమే.ఆ రాయితీ, ప్రభుత్వ ఉచితాలు వద్దనుకుంటే జర్నలిస్టులు కాకుండా పోతారా? అసలు జర్నలిస్టులకు గుర్తింపుగా అక్రిడేషన్ అనే పదాన్ని తీసుకుని రావడమే దారుణం.ఇలాంటి ఆలోచన చేస్తున్న ఏ ప్రభుత్వమైనా గుడ్డి ప్రభుత్వమే.తెలివిలేని మతిలేని సర్కారే.మరి ఇప్పుడు వాహనాల మీద ప్రెస్ అనేది కేవలం అక్రిడేషన్ ఉన్నవారు మాత్రమే రాసుకోవాలనుకునే జీవో తేవడంలో సంబంధిత మంత్రీ అధ్యయనం చేసి ఈ విధానానికి అనుమతి ఇచ్చారా?లేక మంత్రికి తెలియకుండా జీవో జారీ చేశారా? లేక ఏదైనా జర్నలిస్టు తాబేదారు సంఘం ఇలాంటి ప్రతిపాదనలు చేసి రేవంత్ సర్కార్‌ని ముంచడానికే చేసిందా? అనేది తేలాల్సి ఉంది.అసలు ముందుగా ఈనాడు,ఆంధ్రజ్యోతి,సాక్షి,నమస్తే తెలంగాణ,నవ తెలంగాణ, వెలుగు,ప్రజాపక్షం, వీ6,టీవీ9,ఎన్టీవీ ఇలా రాష్ట్రంలో ఉన్న అన్ని మీడియాల చేతిలో ఎన్ని అక్రిడేషన్లు ఉన్నాయి?ఆ మీడియాలకు రాజకీయ పార్టీలకు ఉన్న ప్రత్యక్ష,పరోక్ష సంబంధాలు ఏంటి? అని ప్రభుత్వం నేరుగా స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలి. అప్పుడు ఏది ప్రజా జర్నలిజం ?ఏది పార్టీల జర్నలిజం? అనేది తేలుతుంది.అప్పుడు ఎవరు వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లు వేసుకోవాలి అనేది తేలుతుంది.పార్టీల మీడియాల్లో పనిచేసే విలేకర్లకు అక్రిడేషన్లు ఇచ్చి ప్రజల కోసం పనిచేసే మీడియాలకు అక్రిడేషన్లకు వివిధ నిబంధనలతో మొండిచేయి చూపి ఇప్పుడు వాహనాల మీద అక్రిడేషన్లు లేనివారు ప్రెస్‌స్టిక్కర్లు వేసుకోరాదని చెప్పడం కేవలం కార్పోరేట్ మీడియాలు,పార్టీల మీడియాలకు కొమ్ముకాయడమే అవుతుంది.నకిలీలను అరికట్టడానికి అనేక మార్గాలున్నాయి..అలా చేయకుండా అక్రిడేషన్ అనే భూతాన్ని పాత్రికేయం మీద రుద్దుతానంటే మూర్కత్వమే అవుతుంది తప్ప జర్నలిజానికి మేలు చేసే చర్యకాదు.ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జర్నజంలో విధానాలను సరళీకృతం చేయాలి.జనం కోసం పనిచేసే పాత్రికేయులను, మీడియాలను గుర్తించాలి.ఏది పార్టీ పాత్రికేయం..ఏది ప్రజాపాత్రికేయం అని గమనించాలి. అప్పుడే ప్రభుత్వ లోపాలను నిజాయితీగా ఆయా మీడియాల ద్వారా తెలుసుకోగలుగుతారు. ప్రభుత్వ లోపాలను సరిచేసుకుని మెరుగైనపాలన అందించగల్గుతారు.అంతే తప్ప ఎంతసేపు చిన్నమీడియాలు,సగటు పాత్రికేయులను అణగదొక్కే విధానాల వెంబడి పరిగెడుతూ తమ నాశనాన్ని తామే కొనితెచ్చుకోవడం అర్థరహితం.గతంలో ఇలాంటి తప్పులు చేసిన ప్రభుత్వాలు ఎలా కనుమరుగయ్యాయో తెల్సిందే. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే తోవలో పోతుండటం దురదృష్టకరం.

**మానసాని కృష్ణారెడ్డి**
**8074124190**
**9618616110**

## జర్నజం చదువుకున్నా..జర్నలిస్టు కాదంట

నేను పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుకున్నా..జర్నలిజంలో ప్రముఖ పాత్రికేయులు సతీష్ చందర్ దగ్గర జర్నలిజం పాఠాలు నేర్చుకున్నా..ఆంధ్రజ్యోతి జర్నలిజం కళాశాలలో జర్నలిజం పూర్తి చేసి జర్నలిస్టుగా పనిచేశా..ప్రముఖ ప్రతికల్లో ఎడిషన్ ఇన్‌చార్జి హెూదాలో పనిచేసి తెలంగాణోద్యమ సమయంలో అనేక చిన్న పత్రికలను స్థాపించి వాటికి ప్రధాన సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించా..2008 సంవత్సరంలోనే స్టేట్ అక్రిడేషన్ పాస్ ఉంది.అనంతరం అక్రిడేషన్ వద్దనుకుని జర్నలిస్టుగా కొనసాగుతున్నా.. ఇన్నేండ్లలో వివిధ అంశాల మీద వేలాది కథనాలు రాశా..ఇప్పుడు నాకు అక్రిడేషన్ లేదు..మరి ప్రభుత్వం తెస్తున్న రోజుకో మతిలేని నిబంధనలతో నేను ఇప్పుడు జర్నలిస్టు కాకుండా పోయా? నాదగ్గర అక్రిడేషన్ లేదు కావున నాకు నా వాహనం మీద ప్రెస్‌స్టిక్కర్లు వేసుకునే హక్కులేదు.. సమావేశాలకు నాకు ఆహ్వానం ఉండదు.పాత్రికేయుడిగా ప్రభుత్వం నన్ను గుర్తించదు..ఇదంతా బాగానే ఉంది..కానీ అక్రిడేషన్లు 90శాతం ఎవరి దగ్గర ఉన్నాయి? మిగతా 10శాతం ఎవరి దగ్గర ఉన్నాయి? ఓ వైపు పార్టీ మీడియాలకు 90శాతం అక్రిడేషన్లు ఇచ్చి..మరో 10శాతం అంగట్లో అక్రిడేషన్లు అమ్ముకునే వ్యవస్థను రూపొందించి..ఇప్పుడు అక్రిడేషన్ ఉంటేనే పాత్రికేయులు లేదంటే నకిలీలు అంటూ పాత్రికేయ గౌరవాన్ని ప్రణాళిక ప్రకారం దిగజార్చుతూ గతితప్పిన నిర్ణయాలు తీసుకుంటే మేం జర్నలిస్టులం కాకుండా పోతామా? జర్నలిజానికి అక్రిడేషనే పట్టా అని మీరు ఏదో వాదం తీసుకొస్తుంటే అసలు మీరు ఇచ్చే అక్రిడేషన్ వద్దు..మీ రాయితీలు మాకొద్దు అని నేను ఛాలెంజ్ విసురుతున్నా..నన్ను జర్నలిస్టు కాదనే దమ్ము ఎవరికి ఉన్నది? గౌరవ మంత్రి పొంగులేటి చెప్పగలరా?నా వాహనం మీద ప్రెస్ అనే స్టిక్కర్లతో నాకు వచ్చిన లాభం ఏంటో ఆయన చెప్పగలరా?30 యేండ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్నా..ప్రభుత్వాలు ఇచ్చిన లాభాలేంటో చెప్పగలరా? ప్రభుత్వాలు మోకరిల్లుతున్న కార్పోరేట్ మీడియాలు,బురద మీడియాల నిజమైన సర్క్యులేషన్‌లు ఎంత? ప్రభుత్వాల నుంచి ప్రకటనలు,రాయితీల పేరుతో దోచుకుంటున్న సొమ్మెంత? ప్రభుత్వం ధైర్యంగా,నిజాయితీగా వీటిపై విచారణ చేసి నిజాలను బయటపెట్టగలదా? అలా చేసిన నాడు అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అని అంగీకరిస్తాం..

## వైభవంగా ప్రారంభమైన

# మేడారం మహా జాతర

**వాస్తవం: మేడారం, జనవరి 28:**

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం మహా జాతర అశేష భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహా జాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరిగింది.

**ముఖ్య విశేషాలు:**

గద్దెల శుద్ధీకరణ: బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్య సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు.

ఆదివాసీ సంప్రదాయం,గొట్టు గోత్రాల ప్రకారం, ఆదివాసీ సాంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సారలమ్మ గద్దె పైకి రాక...**

సాయంత్రం 6 గంటల సమయంలో కన్నెపల్లి నుంచి హనుమంతుని రక్షా కవచం (నీడ) లో సారలమ్మ దేవత బయలుదేరి, రాత్రి 10 నుండి 11 గంటల మధ్య మేడారం గద్దెలకు చేరుకున్నారు.

**దేవతల ఆగమనం:** అదేవిధంగా కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను పూజారులు మేడారం గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టించారు.

**కళ్యాణ మహోత్సవం:** మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవార్లకు, పగిడిద్ద రాజులకు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

**జనసంద్రమైన జంపన్న వాగు...**

మేడారం జాతరలో భక్తులు జంపన్న వాగులో అధిక సంఖ్యలో పుణ్య స్నానాలు చేశారు. కుంభమేళాలో గంగానది వెంట ఇసుక వేస్తే రాలని జనాలు ఎలా ఉంటారో... జంపన్న వాగు వద్ద అదే పరిస్థితి కనబడింది. సంతానం లేని భక్తులు సంతానం కలగాలని, జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వెదురువనం, కొబ్బరికాయలతో పూజలు జరిపి ముడుపులు కట్టడం కనిపించింది.

**ఎదురు కోళ్ల మొక్కు...**

సమ్మక్క సారలమ్మ జాతరలో ఎదురు కోళ్ల మొక్కు ప్రధానమైనది. సమ్మక్క సారలమ్మ లను గద్దె పైకి తీసుకువస్తున్న క్రమంలో భక్తులు ఎదురుకోళ్ళతో స్వాగతం పలుకుతారు. తమ చేతిలో ఉన్న కోళ్లను ఎగురవేస్తూ మొక్కుకుంటారు. అనంతరం ఆ కోళ్లను తల్లులకు బలిస్తారు. ఇవే కాకుండా జాతరలో మేకలను, గొర్రెలను కూడా బలివ్వడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలో తలనీలాలు కూడా భక్తులు అధికంగా ఇవ్వడం సాంప్రదాయంగా వస్తుంది.

**జాతరలో శాశ్వత వసతులు...**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహా జాతరను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తులు సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు "తెలంగాణ కుంభమేళా"గా విశేష ఖ్యాతి ఉంది. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ఈసారి పునర్నిర్మాణ పనుల వల్ల మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**తాత్కాలికం కాదు...శాశ్వత నిర్మాణాలు.**

గతంలో ప్రతి జాతర సందర్భంగా తాత్కాలిక వసతులతో సరిపెట్టిన పరిస్థితికి భిన్నంగా, ఈసారి వందల ఏళ్ల పాటు నిలిచేలా పూర్తి రాతి కట్టడాలతో గద్దెల చుట్టు పునర్నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే ప్రభుత్వం ఈ పనులకు శ్రీకారం చుట్టింది.గద్దెల విస్తరణకు మాత్రమే రూ.101 కోట్లు. సుమారు 4 వేల టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా నిర్మించారు. 46 స్తంభాలతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.

**శిలలపై ఆదివాసీ చరిత్ర....**

మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, జీవనశైలి, కోయ వంశ చరిత్రను శిల్పాల రూపంలో చెక్కించారు.930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా రూపొందించిన ఈ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నతో పాటు ప్రకృతిలో మమేకమై జీవించే ఆదివాసుల జీవన వైవిధ్యాన్ని ప్రతిభింబించే పులి, జింక, ఏనుగు, నెమలి వంటి వన్యప్రాణుల ప్రతిరూపాలు చెక్కించారు. సుమారు 750 కోయ ఇంటి పేర్లు, 7 వేలకు పైగా శిల్పాలు గిరిజన చరిత్రను భావితరాలకు తెలియజేసేలా రూపొందించారు.

**విస్తరించిన రహదారులు, క్యూ లైన్లు...**

రహదారులు, క్యూ లైన్లు, పార్కింగ్‌లను భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల నుంచి నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ, శాస్త్రీయ క్యూ లైన్లు, వాచ్ టవర్లు, సత్రాలు ఏర్పాటు చేశారు.పార్కింగ్ సమస్య తలెత్తకుండా 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. మేడారానికి చేరే అన్ని రహదారులు వాహనాల రాకపోకలు, భక్తుల గుడారలతో ములుగు అటవీ ప్రాంతం ముఖ్యంగా తాడ్వాయి మండలం రద్దీగా మారింది. జాతర ముఖ్య ఘట్టాలు ప్రారంబమైనందున మేడారం జనారణ్యమైంది.





**3 కోట్ల వరకు భక్తులు వస్తారని అంచనా...**

గత జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు హాజరవ్వగా, ఈసారి 3 కోట్ల మంది వస్తారని అంచనా. గత నెల రోజుల నుండి దాదాపు 1 కోటి పైన భక్తులు సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.మొత్తం 21 శాఖల సమన్వయంతో 42,027 మంది అధికారులు, సిబ్బందిని విధులు నిర్వహిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించారు. అన్నీ సెక్టార్ లకు వాకీ టాకీ లను ఏర్పాటు చేసి సెక్టార్ వారీగా ఏ ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు.

**రవాణా, వైద్య, భద్రతా చర్యలు...**

టీజీఎస్ఆర్టీసీ ద్వారా 4 వేల బస్సులు, 51 వేల ట్రిప్పులు నడపనున్నారు.వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తునారు. స్పెషలైస్డ్ డాక్టర్స్ మందులు అన్నీ అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు, జంపన్న వాగులో ఈతగాళ్లను మోహరించారు. జంపన్న వాగులో భక్తులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు.

**డిజిటల్ మయంగా మేడారం:**

డిజిటల్ యుగంలో మేడారం సమాచారాన్ని అంధిచేందుకు డిజిటల్ వేదికను జిల్లా యంత్రాంగం యెంచుకున్నది.భక్తుల సౌకర్యం కోసం మేడారం జాతర 2026 మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, 'మై మేడారం' వాట్సాప్ చాట్‌బాట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. భక్తులకు మేడారం జాతర పూర్తి సమాచారం డిజిటల్ ప్లాట్ ఫామ్ అందిస్తున్నారు.పార్కింగ్, వైద్య శిబిరాలు, టాయి లెట్లు, ఎస్ ఓ ఎస్ సేవలు, మిస్సింగ్ పర్సన్స్ వివరాలు ఒక్క క్లిక్‌తో తెలు సుకునే వెసులుబాటు కల్పించారు.

**ప్లాస్టిక్ రహిత జాతరగా...**

అరణ్యమే ఆలయం... ప్రకృతే దేవత అన్న ఆదివాసీ తత్వానికి అనుగుణంగా ఈసారి ప్లాస్టిక్ రహిత మేడారం నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భక్తుడి పై వుందని మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పర్యవేక్షణలో, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారథ్యంలో ఈసారి మేడారం మహాజాతరను ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

**క్యూ లైన్‌ల ద్వారా భక్తులకు సులభంగా దర్శనం...**

వన దేవతల జాతర సందర్భంగా మేడారంకి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. మహా ఘట్టం లోని మొదటి ఘట్టం బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ గద్దెకి వచ్చిన సందర్భంగా భక్తులకు వివిధ శాఖల అధికారులు తగు ఏర్పాట్లు చేసారు. గద్దెల వద్ద ఎత్తు బంగారం ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అధికారులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సులభంగా దర్శనం జరిగేలా పోలీస్, వాలంటీర్లు, రెవిన్యూ తదితర శాఖలకు సంబందించిన అధికారులు తమ విధులను సమర్థ వంతంగా నిర్వహిస్తున్నారు. ఇంతకు ముందు జాతరకు వచ్చినప్పటి కంటే ఈసారి దర్శనం చాలా తొందరగా పూర్తి అయ్యిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జంపన్న వాగులో అపశ్రుతి... భక్తుని మృతి



మేడారం, జనవరి 28:మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర మొదటి రోజే అపశృతి చోటుచేసుకుంది. బుధవారం ప్రారంభమైన జాతరలో మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్ల దర్శనానికి మేడారంకు వచ్చారు. పుణ్య స్నానంలో భాగంగా జంపన్న వాగులో దిగిన సమయంలో ఆయన నీటి ప్రవాహాన్ని గుర్తించలేక జంపన్నవాగులో కొట్టు కుపోయాడు. కళ్ళముందే జరిగిన ఘటనతో కుటుంబ సభ్యులతో పాటు అక్కడ ఉన్నటువంటి భక్తులు అయోమయానికి గురయ్యారు. సంఘటన జరిగిన వెం టనే ఎస్డిఆర్ఎఫ్ బృందానికి విషయాన్ని తెలుపగా వారు రంగంలోకి దిగి జం పన్న వాగులో గాలింపు చర్యలు చేపట్టి చివరకు మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుల రోదనలు అక్కడి భక్తుల మనసులను కలచివేశాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

**జంపన్న వాగులో జాగ్రత్తగా ఉండాలి...**

జంపన్న వాగులో కొన్నిచోట్ల అకస్మాత్తుగా లోతు పెరగడం, ప్రవాహం బలంగా ఉండటమే ప్రమాదానికి కారణమని అధికారులు భావిస్తున్నారు. భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించేటప్పుడు ఎక్కువ లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగిన ప్రాణాలు కోల్పోతాయని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## రామకృష్ణాపూర్ పట్టణంలో

# మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు,**

**కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన వ్యక్తులతో పాటు,ప్రజాదరణ ఉన్నవారికే టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. టికెట్ రాని ఆశావహులు నిరాశ చెందవద్దన్నారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపునిస్తుందని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో అందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు.ప్రతీ గడపకు వెళ్లి ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని



కోరారు. రాబోయే మూడేండ్లతో పాటు మరో 5 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మోకనపల్లి రామకృష్ణ,నీలం శ్రీనివాస్ గౌడ్,గాండ్ల సమ్మన్న,ఎండి అజీజ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



**వాస్తవం : దౌల్తాబాద్**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా నిలుస్తోందని బీజేపీ మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి అ న్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామానికి చెందిన కాసులవాడ దివ్యకు రూ. 12,000, కదారి స్వామికి రూ. 44,500, అలాగే సూరంపల్లి గ్రా మానికి చెందిన దాసరి పెద్ద నరసయ్యకురూ. 12,000 ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. లబ్ధిదారులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్?చార్జ్ లు గడ్డ మీది స్వా మి,ఎన్ఎస్ నరసింహులు,మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్‌లు స్వామి,బొల్లం స్వామి, బూత్ అధ్యక్షులు కుమార్,శివకుమార్?తో పాటు బీజేపీ నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు ఈనెల 28 తేదీ నుండి 30 వ తేదివరకు నామినేషన్ల దాఖలుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను తిరుమలగిరి ఉపాధి హామీ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. తొలిరోజు తొమ్మిది నామినేషన్‌లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు.నామినేషన్లప్రక్రియను సూర్యాపేట ఆర్డీఓ వేణుమాదవరావు,డి ఎస్పీ ప్రసన్న కుమార్,నాగారం సీఐ నాగేశ్వర్ రావు,ఎస్సై వెంకట్ రెడ్డి,తహసీల్దార్ హరిప్రసాద్ తపరిశీలించారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




**చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్**

**తిరుమల ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ ప్లేయర్స్‌కి జెర్సీలు అందజేత**

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,తిరుమల ఫర్టిలైజర్ అధినేత లింగల మల్లయ్య ఆధ్వర్యంలో చందుర్తి క్రికెట్ క్రీడాకారులకు బుధవారం జెర్సీలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్ హాజరై వారి చేతుల మీదుగా క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువకులు గ్రామీణ క్రీడల పై ఆసక్తి చూపుతూ, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. తిరుమల ఫర్టిలైజర్స్ వారు గత కొన్ని ఏళ్లుగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయం చేయడాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల తిరుమల్,క్రీడాకారులు సాగర్,రాకేష్,మొ సిన్, సుబ్బు,యాకూబ్,సిరి,బబ్లు,రాహుల్‌తో పాటు క్రికెట్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ పై సర్పంచి కక్ష సాధింపు చర్యలు

**టీచర్ మెటర్నటీ లీవ్‌లో ఉండగా**

**జెండా ఎగరవేయలేదంటూ ప్రచారం**

**హత్నూర : వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి అంగన్వాడీ టీచర్ గత ఆరు నెలలుగా ప్రసూతి సెలవుల్లో ఉండడం వల్ల తను విధులకు హాజరు కాలేదని,అది తెలుసుకోకుండా స్థానిక సర్పంచి తనపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాల్వ గడ్డ లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు.రిపబ్లిక్ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ గద్దెకు రంగులు వేయించి పోటోలు తీసి వివిధ పత్రికల్లో, మీడియా చానెల్స్ లో వేయించి నన్ను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ,ప్రస్తుతం తను బీరంగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్నట్లు ఆమె కన్నీరు మున్నీరవుతూ తెలిపారు.గత ఆరునెలల క్రితం గర్భం దాల్చడంతో వైద్యుల సూచన మేరకు మెడికల్ సెలవులు అవసరమని తెలిసింది.దీంతో నాపై అధికారులకు తెలియజేయడంతో నా ఆరోగ్య పరిస్థితి అర్థం చేసుకొని తనకు మెడికల్ సెలవులు 6 నెలలు మంజూరు చేశారని అంగన్వాడీ టీచర్ లక్ష్మీ తెలిపారు.ఇవేవీ తెలుసుకోకుండా సర్పంచి ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తనను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వెల్లబోసుకుంది. కాగ ఆయా కూడా ప్రసూతి సెలవులలో ఉన్నందున ఇంచార్జ్ అంగన్వాడీ టీచర్ నెలనెలకు బాలింతలకు ,గర్భిణులకు, చిన్నపిల్లలకు సరిపడే సరుకులను పై అధికారుల సూచన మేరకు సరఫరా చేస్తున్నట్లు లక్ష్మీ పేర్కొన్నారు.ఒక మహిళా అంగన్వాడీ టీచర్ అని కూడా చూడకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచి అంతారం పోఛాగౌడ్ తన పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ప్రతిష్ఠను దెబ్బ తీ



యడానికి వాళ్ళే రాత్రికి రాత్రి గద్దెకు రంగులు వేసి, ముగ్గులు వేయించి జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా ఉంచి పోటోలు తీసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.నా 20 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎక్కడా కూడా చిన్న తప్పు చేయకుండా విధులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.నాకు సంతానం లేనందున పాఠశాల విద్యార్థులే నా పిల్లలుగా భావిస్తూ విధులు నిర్వహిస్తున్నా,నా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ నామినేషన్ కేంద్రంలో పరిశీలన**

**వాస్తవం : వేములవాడ**

స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్ఓలు, 10 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీంలను నియమించామని వివరించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్





కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం, మున్సిపల్, పోలీసుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్ డి ఓ రాధా బాయి, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి రిపోర్టు తెప్పించుకొని వెంటనే అమలు చేయాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి డిమాండ్**

**వాస్తవం : సిరిసిల్ల**

పి ఆర్ సి రిపోర్టులు తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవురం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జి వైద్యుల రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ...పి ఆర్ సి గడువు ముగిసి రెండు సంవత్సరాల కాలం దాటినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని, దీనివలన ఉపాధ్యాయ, ఉద్యోగులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే పిఆర్ సి నివేదికను తెప్పించుకొని సముచితమైన పి ఆర్ సి ఫిట్ మెంట్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధ్యాయులు టెట్ పట్ల చాలా ఆందోళన చెందుతున్నారని, 20 ఏళ్లకు పైగా సర్వీస్ కలిగి నటువంటి ఉపాధ్యాయులు ప్రస్తుత పరిస్థితిలో టెట్ అర్హత సాధించాలనే ఎన్ సి టి ఈ నిబంధన సహేతుకం కాదని, టెట్ పరీక్షను 2011లోపు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం మాట్లాడుతూ.... పెండింగ్ లో ఉన్న డి ఎ, ఏరియర్స్ వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలు కొత్త డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి , జిల్లా పూర్వాధ్యక్షులు రాష్ట్ర కౌన్సిలర్ దొంతుల శ్రీహరి, జిల్లా కమిటీ సభ్యులు సురేష్, విష్ణు, ఎల్లయ్య రాష్ట్ర కౌన్సిలర్లు సత్యనారాయణ, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ బాధ్యులు పాల్గొన్నారు.




**టిజియుఈఈయు సీఐటీయూ యూనియన్**

## డైరీ ఆవిష్కరణ



**వాస్తవం : దౌల్తాబాద్**

తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం యూనియన్ డైరీ, క్యాలెండర్‌ను దౌల్తాబాద్ సెక్షన్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ లక్ష్మణ్, లైన్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీఎస్ పిడీసీఎల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామగౌని రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సీఐటీయూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు నజీర్, డివిజన్ సహాయ కార్యదర్శి యాదగిరి యాదవ్, సెక్షన్ అధ్యక్షులు పద్మనాభం నాయకులు బుచ్చయ్య, సురేష్, కర్ణాకర్, నర్సింలు, రాజేశం, శేఖర్ అప్ప (కాంట్రాక్టర్), సుభాష్, రవీందర్, అజయ్, రాకేష్, ప్రశాంత్ తదితరులు, పాల్గొన్నారు.


# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**వాస్తవం : అడ్డగూడూరు**

అమ్మ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 80 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పాఠశాల ప్రిన్సిపల్ రూప్సీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే అడ్డగూడూరు మండలాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అమ్మ ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రోళ్ల



సురేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ చిప్పలపల్లి పరశురాములు, శంకర్, మహేష్, గుంటికాడి శంకర్, శ్రీశైలం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలై అన్నదాన సత్రంలో లక్కీడ్రా పూర్వజన్మ సుకృతం

కరక సిద్దు గురుస్వామి

వాస్తవం : కామారెడ్డి జిల్లా ప్రతినిధి

శబరిమలై అన్నదాన సత్రంలో లక్కీ డ్రా లో విజేతగా నిలవడం పూర్వజన్మ సుకృతమని కర్క సిద్దు గురుస్వామి అన్నారు. అఖిల భారత అయ్యప్ప సింగ్మద్ర సేవా ట్రస్ట్ తత్వ మసి సేవా సమాజం ఆధ్వర్యంలో శబరిమలలో నవంబర్ 16,2025 నుంచి జనవరి 20,2026 వరకు నిర్వహించిన మహా అన్నదాన మందిరంలో నలుగురికి విజేతగా అనుకోవడం జరిగిందన్నారు అందులో చిన్మధ సేవా ట్రస్ట్ సభ్యులు కర్క సిద్దు గురుస్వామి ఆధ్వర్యంలో మొదటి విజేతగా తెలంగాణ రాష్ట్రం నిజాంబాద్ జిల్లా వర్ని మండలం శ్రీనగర్ గ్రామంలో ఆదిలక్ష్మి సత్యనారాయణ లక్కీ డ్రా లో విగ్రహాల సెట్ విజేతగా గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు అనంతరం కర్క సిద్దు మాట్లాడుతూ అందరిపై అయ్యప్పస్వామి ఆశీ



స్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం గురుస్వామి సత్యనారాయణ గురుస్వామి గంగాధర్ గురుస్వామి తిలక్ గురుస్వామి ప్రదీప్ గురుస్వామి సంగమేశ్వర స్వామి తదితరులు పాల్గొని గెలుపొందిన విజేతకు వీరి సమక్షంలో అందజేయడం జరిగిందని అన్నారు.

కోటపల్లి మండల్ మల్లంపేటలో

# సమ్మక్క-సారక్క జాతర

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేట గ్రామంలో 28.01.2026 బుధవారం వనం తీసుకు రావడం.29.01.2026 గురువారం రోజున సమ్మక్క-సారక్కతల్లులకు బోనాల సమర్పించి జాతర నిర్వహించడం జరుగుతుంది. కావున మల్లంపేట మరియు పరిసర ప్రాంత భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి తాళ్ళ వెంకటమ్మ –బాపు మల్లంపేట సర్పంచ్ కోరారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుని పరామర్శించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింహారెడ్డి

వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీంను కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి బుధవారం పరామర్శించారు.రహీం మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి రహీం తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, రహీంను కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ రాజారాంరెడ్డిలు పరామర్శించి ఓదార్చారు.



# నిజాయితీగా,నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

**మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికలలో అధికారులు విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికీ సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు,సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు.పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉల్లంఘనలను,నగదు, మద్యం పంపిణీని గుర్తించడం,రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, వీడియో రికార్డు చేయడం చాలా కీలకమని,ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దనిసూచించారు.వీటికి సంబంధించిన అన్ని వివరాలతో సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు.నగదు సీజ్ చేసే సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని పేర్కొన్నారు. నగదు సీజ్ చేసిన సమాచారం ఐటీ అధికారులకు ఇవ్వాలని సూచించారు.సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియో గించిన వాహనాలు, కుర్చీలు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు.ప్రచార వాహనాలకు మున్సిపల్ కమిషనర్లు, లౌడ్ స్పీకర్లకు పోలీస్ ల నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సమీప ఎస్ హెచ్ ఓ ల నుంచి ఎన్ఓసీ తీసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డు సభ్యుడు రూ. లక్ష వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చని వెల్లడించారు. జోనల్ ఆఫీసర్స్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వినియోగంలో ఉన్నాయా చూడాలని ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల రోజున అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. స్థానికేతరులు ఇక్కడ ఉండకుండా చూడాలని





సూచించారు. పోలింగ్ రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది జోనల్ ఆఫీసర్స్ తో పాటు వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు అన్ని టీంలు నివేదికలను జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు పంపాలని సూచించారు.అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, ట్రైనర్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో రాణించాలి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని విద్యార్థులచే వారి చరిత్రను,పోరాటం గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మక్క సారలమ్మ వేషధారణలో మేడారంలో జరుగుతున్న ఆదివాసి గిరిజన జాతర చరిత్రను, ఆదివాసుల సంస్కృతిని అభినయంతో వివరించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రజిత మాట్లాడుతూ... మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఆసియాలోని అతిపెద్ద జాతర. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో సమ్మక్క సారలమ్మల వీరమరణానికి చిహ్నంగా జరుగుతుంది. వీరిద్దరూ గొప్ప త్యాగం, వీరత్వం, ఆత్మగౌరవానికి చిహ్నంగా చెప్పుకోవడం జరుగుతుంది.కాబట్టి విద్యార్థులంతా సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ధైర్య సాహసంతో జీవితంలో గొప్పగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపతి రమేష్,అర్చిత, తిరులమ, విద్యార్థులు పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం
డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక


## గ్రామీణ యువతకు క్రీడలే దిశ నిర్దేశం



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడుతున్నాయని తహసిల్దార్ చంద్రశేఖర్ రావు,ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రీ,ఎంఈఓ గజ్జల కనకరాజు అన్నారు. బుధవారం ఎంజెపి బాలుర పాఠశాలలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.పోటీల ప్రారంభానికి ముందు వివిధ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని,క్రమశిక్షణ,ఐక్యత, క్రీడాస్ఫూర్తే అసలైన విజయమని వారు యువతకు సూచించారు.ఇలాంటి పోటీలు యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఇన్?చార్జ్ ఎంపీఓ శ్రీనివాస్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన హెచ్ఎంఎస్ నాయకులు



వాస్తవం : జైపూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను నిరసిస్తూ వాటిని వెంటనే రద్దు చేయాలని వచ్చేనెల ఫిబ్రవరి 12వ తేదీ నాడు జాతీయ కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగినది.జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సింగరేణిలో కూడా సమ్మెను చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యానికి బుధవారం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నాడు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, అధ్యక్షులు తిప్పారపు సారయ్య,కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్, పూర్ణ చందర్, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి అశోక్,ఫిట్ సెక్రటరీ ఎర్రం శెట్టి సాయి కుమార్ పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy